VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VP/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పంపుటి 24 పంచిక 2 | విజయవాడ 7-4-74 ఆదివారం | 8 పేజీలు 18 పైసలు

ఆంధ్రప్రదేశ్ సప్తమ రైతు మహాసభ దృశ్యాలు



స్వాగతంచెబుతున్న ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ రజబలి (ఎం.యల్.ఎ.)



ప్రతినిధులలో ఒక భాగం

ప్రారంభోపన్యాసం చేస్తున్న డా॥ జడ్.ఎ. అహ్మద్. అనువదిస్తున్న శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (ఆంధ్ర రైతువంతు ప్రధాన కార్యదర్శి)

ఇదీలోకం

"బుక్‌పోస్టుల పద్ధతిని రద్దుచెయ్యరు కదా? మనం కొనుక్కోలేని మేగజీన్‌లు చదవగలుగుతున్నాం, వాటివల్ల."

డాక్టర్ల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

వేతనాలకు సంబంధించి ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను ఢిల్లీ జూనియర్ డాక్టర్లు "అసమ్మతితో" అమోదించి గత 35 రోజులుగా జరుపుతున్న సమ్మెను విరమించారు.

పార్లమెంట్ హౌస్ సమీపంలోని లోట్ భవన్‌లో జరిగిన జనరల్‌బాడి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనలు మేము ఆశించినంతగా లేకపోయినప్పటికి వాటిని పరిశీలించేందుకు అంగీకరించడం జరిగింది. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదన్న ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకోవడింది అని జూనియర్ డాక్టర్ల సమాఖ్య ఒక ప్రకటనలో పేర్కొంది.

నేటినుంచి పనిలో ప్రవేశించాలనికూడా జనరల్‌బాడీ నిర్ణయం తీసుకుంది

నూతన ప్రతిపాదనలపై ప్రభుత్వాన్ని కొన్ని వివరణలు కోరడం జరిగింది మాకు సంతృప్తిని కలిగించే విధంగా కొన్ని వివరణలు లభ్యంకాలేదు.

జూనియర్ డాక్టర్లు మొదటి, రెండవ, మూడవ సంవత్సరాలలో వరుసగా రు. 800 రు. 850, రు. 600 వేతనం పొందుతారు. 35 శాతం కనుపుతత్వాన్ని, 6 శాతం పిటి కాంపెన్ సేషన్ అలవెన్సులు కూడా వీరికి ఇవ్వబడతాయి.

1974 జనవరి ఒకటవ తేది నుంచి ఈ స్కేళ్లు అమలులో వస్తాయి.

ఖమ్మంలో నేడే మహాప్రదర్శన, సభ

ఖమ్మం, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్ సప్తమ రైతు మహాసభల ముగింపు సందర్భంగా రేపు ఖమ్మంలో భారీ మైన ప్రదర్శన, మహాసభ జరుగుతుంది.

ప్రదర్శనలో, మహాసభలో పాల్గొంటున్న వేలాదిమంది ప్రతినిధులు, పరిశీలకులు, పత్రికాప్రతినిధులు వందలాది రెడ్‌షర్టు వలంటీర్లతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి, పొరుగు జిల్లాల నుండి వచ్చే వేలాది ప్రజలు పాల్గొంటారు.

ప్రదర్శన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై పట్టణంలోని ముఖ్య వీధులగుండా నడిచి మహాసభ జరిగే పెవిలియన్ గ్రౌండ్స్‌కు చేరుకుంటుంది.

మహాసభ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. అఖిల భారత కిసాన్‌సభ అధ్యక్షులు డా॥ జడ్. ఎ అహ్మద్, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బండ్రపాజేశ్వరరావు అఖిల భారత కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రదీప్ సిన్హా, తెలంగాణా పాయుడు రైతాంగ పోరాట నేత శ్రీ రావి నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతువంతు అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమల గిరిప్రసాదరావు, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు,సంగిస్తారు.

మహాసభ అనంతరం సుప్రసిద్ధ కళాకారుడు శ్రీ వంపట్కుమార్ బృందంవారిచేసాంస్కృతికప్రదర్శన జరుగుతాయి.

అహ్మద్ ప్రసంగం

రైతునగర్, ఏప్రిల్ 6

ప్రభుత్వం కోట్లి రూపాయల ప్రజాధనం వెచ్చించి చేపట్టున్న పథకాలు, ప్రాజెక్టులు బూటర పోకర్యాలను పాలకవర్గం తన వర్గ ప్రాబల్యాన్ని పెంచుకోవడం కోసం ఉపయోగించుకుంటుందని అఖిలభారత రైతు సంఘ అధ్యక్షులు శ్రీ జెడ్. ఎ. అహ్మద్ విమర్శించారు.

(శ్రీ అహ్మద్ రైతు మహాసభ ప్రారంభోపన్యాసాన్ని నిన్న కొంత భాగం ఇచ్చాం మిగిలింది నేడిస్తున్నాం. సం॥)

రైతు సంక్షేమం ప్రతిశీల శక్తులు ఈ ప్రాజెక్టులను అభివృద్ధి పథకాలను పేద, పన్నుకాడు రైతాంగానికి అందుబాటులో కొచ్చేందుకు సమర్థవంతంగా పోరాటం కల్పించుకొని పోరాడాలని అయన పిలుపిచ్చారు

ఈ విధమైన కృషిని మన సంఘాలు చేపట్టకపోవడం దురదృష్టకరమని అయన అన్నారు.

గ్రామీణఆర్థికవ్యవస్థలోవస్తున్న మార్పులను శాస్త్రీయంగా అధ్యయనంచేసి మారిన పరిస్థితులలో రైతు కోర్కెలు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలుచేపట్టాలని కోరారు.

ఎన్నో సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ రైతు ఉద్యమాలు నిర్మించి అనేకపోరాటాలు నిర్వహించింది. అనేక విజయాలు సాధించింది. అయినా రైతాంగంలో అత్యధిక భాగం యధాతథ వాదులు, మితవాద శక్తులు. జాతీయ బూర్జువా వర్గం ప్రభావం క్రింద వుండం వలన రైతువంపు నాయకత్వం మారుతున్న పరిస్థితులను అవగాహన చేసుకోలేక పాతిక

(మిగతా 2 వ పేజీలో)

ప్రభుత్వ పెట్టుబడిదారీ పంథాకు వ్యతిరేకంగా

సమరశీల రైతాంగ పోరాటాలు: మహాసభ

రైతునగర్, ఏప్రిల్ 6

ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానంపరిణామంగా వ్యవసాయ రంగంలో వచ్చిన దీర్ఘ పరిస్థితులు నెదుర్కొనేందుకు సమరశీల ఉద్యమ నిర్మాణం అవసరమని రైతు మహాసభలో నేటి తర్వాత సందర్భంగా పలువురు ప్రతినిధులు తెలిపారు.

రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చారు చర్చించి సూచనలు చేశారు.

అదికార్లలో అరుగడుగునా పేరుకున్న అవినీతి అంతగొంతితనం రైతులకు పెద్ద సమస్యగా ఉందని శ్రీ రెడ్డి కొండలరావు (తూ॥గో) అన్నారు.

చెరకు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై శ్రీ మాదాల వెంకటస్వామి (పశ్చిమగో) వివరించారు.

విద్యుత్, డీజెల్ కొరతవల్ల పంటలు దెబ్బతింటున్నాయని శ్రీ ఎస్. మోహన్‌రావు (వరంగల్) చెప్పారు.

పాగుకు లాయకైన వేలాది ఎకరాల భూమిని రైతులు భూమిలేని వ్యవసాయకార్మికులకు పంచేందుకు పోరాటం సాగించాలని శ్రీ వి. రామకృష్ణారావు (నల్గొండ) పిలుపిచ్చారు.

పాగార్ పీరును ఖమ్మం జిల్లాకుమళ్ళించేందుకు ఆందోళన కార్యక్రమం చేపట్టాలని శ్రీ దారిరెడ్డి వెంకటపతి (ఖమ్మం) ఉద్బోధించారు

ఏలూరు శ్రీకాకుళంలో గిరిజనులపై జరుగుతున్న పాశవిక దోపిడీని శ్రీ మేకా సూరిబాబు వివరించారు. ఇంకా తర్వాతలో శ్రీయుతులు (గ్రహ్మానందం (గుంటూరు), నాగాదిచెర్లకట స్వామి (ప్రకాశం), పిన్నయ్య (అదిలాబాద్) కడహ పిన్ (భద్రాచలం) వర్మనాథయ, (నెల్లూరు) విజయరెడ్డి (మెదక్) అచ్యుతరామయ్య(కృష్ణా), నాగిరెడ్డి (కడప), అల్లూరి వెంకట నాగరాజు (పశ్చిగో) పాల్గొన్నారు.

సరదేశాలు

అంతకుముందు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ కోంద్రు సుబ్బారావు మహిళా నాయకురాలు శ్రీమతి బిజ్‌రాజీ గౌడ్ మహాసభకు సందేశాలిచ్చారు.

రాజ్‌నారాయణ్ బహిష్కరణ

బీహార్ మండి

పాట్నా, ఏప్రిల్ 6

ఉత్తర ప్రదేశ్ మండి గత రాత్రి ఇక్కడకు వచ్చిన యస్. యస్. పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో రాష్ట్ర సరిహద్దు (మొగల్ సరాయ్) అవతలకు పంపివేశారు.

మొగల్ సరాయ్ దాటేవరకు ఆయన వెంట పోలీసులు కూడా వున్నారు

దేశ రక్షణ నిబంధనల క్రింద శ్రీ రాజ్‌నారాయణ్‌ను బీహార్‌నుంచి బహిష్కరిస్తూ నిన్న ఉత్తర్వులు జారీచేయబడినవి

మూడురోజులపాటు ఇక్కడ జరిగే ఎస్. యస్. పి జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు

సమైక్య కార్యాచరణ: జాతీయస్థాయి పిలుపు

4 విద్యార్థి, యువజన సంఘాల హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 5

అవినీతి నిరోధకులకూ అధిక ధరలూ నిరుద్యోగానికి వ్యతిరేకంగా సమైక్య కార్యాచరణ సాగించాలని తమ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపును ప్రదేశ్ యువజన కాంగ్రెస్, యువజన సమాఖ్య, ప్రదేశ్ విద్యార్థి సమాఖ్య, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లు స్వాగతించాయి.

దీని అమలుకు ఐక్య కృషిని అభివృద్ధి చేస్తామని ఈ సంఘాలు ఒక ప్రకటనలో స్పష్టం చేశాయి.

ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్, విజయవాడల్లో సదస్సులు నిర్వహించాలని వారు నిర్ణయించారు. ఈ సదస్సుల తర్వాత జిల్లా, తాలూకా సదస్సులు జరుగుతాయని రాష్ట్రవ్యాప్త ఆందోళనకు కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు.

అఖిలభారత యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. సుధాకరరెడ్డి, అఖిలభారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అజిత్‌పాషా, ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఇంద్రసేనారెడ్డి, నేషనల్ స్టూడెంట్స్‌యూనియన్ రాష్ట్రంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. శ్రీనివాస్ నేటిసాయంత్రం ఇక్కడి పత్రికాగోష్ఠిలో పాల్గొంటారు.

జాతీయ స్థాయిలో పై సంస్థల నాయకత్వం చేసిన నిర్ణయాలను శ్రీ సుధాకరరెడ్డి వివరించారు. అవినీతి నిరోధక శక్తుల ఎదురుదాడిని తిప్పికొట్టి యువజన విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు సాధించేందుకు సామాన్య ప్రజలతోపాటు శక్తులు ఐక్యత అత్యంత అవసరమని తమ జాతీయ నాయకత్వం భావించిందన్నారు.

10 వ ప్రపంచ యువజన మహాసభ సందర్భంగా పై నాలుగు సంస్థలూ ఒక వేదికపైకి వచ్చాయి అయితే సంయుక్త కార్యాచరణ సాగించడం ఇదే ప్రథమం కాగలదు.

లాకప్‌లోని వ్యక్తి మృతి

లాఠీ దెబ్బలకు

కొత్తపట్నం, ఏప్రిల్ 6

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా కొత్తపట్నం గ్రామంలో బస్‌స్టాండువద్ద గత నెలలోనే ఆర్.టి.సి.కార్మికుడు కృష్ణ, మరియు అంగిలా వాలిమన్ సుబ్బులకు జరిగిన తగాదాను పురస్కరించుకొని దగ్గరలోనే వున్న పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి పోలీస్ స్టేషన్‌కు చెందిన శ్రీ ఆనందరావు మరో కానిస్టేబుల్ యిద్దరినీ పోలీస్‌స్టేషన్‌కు లాక్కెళ్ళారు.

దారిలోనే శ్రీ సుబ్బులను విపరీతంగా కొట్టినందువల్ల స్పృహతప్పి పడిపోగా స్టేషన్‌కు ఈడ్చుకెళ్ళారు. ఇక కృష్ణను లాకప్‌లోపెట్టి లాఠీతో విపరీతంగా దాడిగా అయన మరణించాడు.

మరణించిన వ్యక్తి శవాన్ని రహస్యంగా వుంచి, 27వ తేదీ రాత్రి హైస్కూలు దగ్గర వున్న మంచినీటి బావిలో పడవేశారు. శ్రీ సుబ్బులను 27 వ తేదీ ఉదయమే వదలి వేశారు.

28 వ తేదీ ఉదయం మంచినీళ్ళకు వెళ్ళిన వారికి శవంకనిపించింది. హైస్కూలు హెడ్ మాష్టర్ పోలీసు వారికి రిపోర్టుచేసగా సాయంత్రం 5 గంటల వరకు ఎవ్వరూ రానందున గ్రామ ప్రజలు ఒంగోలు డి. యస్. పి. కి ఫోను చేశారు. డి యస్ పి. సాయంత్రం 5½ గంటలకు వచ్చి శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపించారు.

కేసును వక్రమంగా దర్యాప్తుచేయాలని గ్రామప్రజలు కలెక్టరుకు దరఖాస్తుఇచ్చారు. దానిపై ఒంగోలు పట్టణకలెక్టరు స్వయంగా గ్రామం వచ్చి విచారణ జరుపుచున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదు.

విద్యార్థులకు ప్రధాని విజ్ఞప్తి

పూనా, ఏప్రిల్ 6

హింసాకాండను రెచ్చగొట్టే రాజకీయ పార్టీల వలకుబడికిలోను కాకుండా, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే శక్తులకులాన్ని చేకూర్చేందుకు పాటుపడవలసిందిగా ప్రధాని శ్రీమతిగాంధీ నేడిక్కడ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

పూనా యూనివర్సిటి రజతోత్సవాలను ప్రారంభిస్తూ అమె పై విధంగా అన్నారు.

ఆర్థిక యిబ్బందులు, సామాజిక వత్తిడులు, ఒక లక్ష్యం లేకపోవడమే విద్యార్థులలో అశాంతికి ప్రధాన కారణం ఇంకా అనేక అన్యాయాలు విద్యార్థులలో అశాంతికి కోడ్పడి వుండవచ్చు అయితే అదిర్మాలు మార్గం కావటమే విద్యార్థులలో అశాంతికి ప్రధాన కారణం అని అమె అన్నారు.

హింసాకాండకు వ్యక్తి చెప్పవలసినదిగా విద్యార్థులను గట్టిగా కోరుతూ శ్రీమతి గాంధీ, హింసాకాండవల్ల జాతీయ ఆస్తులకు నష్టం కలగటమేకాక విద్యార్థులలో వుండే సృజనాత్మక లక్షణాలను నాశనం చేస్తుందనిఅమె అన్నారు.

గతంలో స్వాతంత్ర్యం కోసం విద్యార్థులను పోరాట రంగంలోకి దించిన అదర్శాలను విద్యార్థులకు గరపే బాధ్యత యూనివర్సిటీలపై వుంది అని అమె అన్నారు

ఎందరో ప్రాణాలనైనా పోగొట్టి అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు ఫాసిస్ట్ శక్తులు పనిచేస్తున్నాయని అమె చెప్పారు.

ప్రజాతంత్ర సంస్థలలో గల నమ్మకాలను విధ్వంసం చేయటానికి, ఆర్థిక అశాంతిని, సామర్థ్యం పేరుతో యువజనులను ప్రక్కదోవ పట్టించేందుకు ఈ శక్తులు ప్రయత్నిస్తున్నాయని అమె అన్నారు.

శ్రీమతి గాంధీకి గౌరవ పట్టా

పూనా, ఏప్రిల్ 6

పూనా యూనివర్సిటి నేడు ప్రధాని శ్రీమతిగాంధీకి గౌరవడాక్టరేట్ డిగ్రీ బహూకరించింది. దీ తో యూనివర్సిటి రజతోత్సవాలు ప్రారంభమయ్యాయి.

195 పాక్ యుద్ధఖైదీల సమస్యపై చర్చ

త్రైపాక్షిక సమావేశంలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విదేశాంగమంత్రులు ప్రధాన సమస్య అయిన 195 మంది యుద్ధనేరస్తులపై చర్చలకు ఉపక్రమించారు.

మూడు దేశాల ప్రతినిధి వర్గాల మధ్య నేడు 30 నిమిషాలపాటు జరిగిన యుద్ధ నేరస్తుల సమస్యను నేటి సమావేశంలో పాకిస్థాన్ ప్రస్తావించింది

ప్రతినిధివర్గం స్థాయిచర్చలు అనంతరం మూడు దేశాల విదేశాంగమంత్రులు సహాయకులు లేకుండా సమావేశమై చర్చలు జరిపారు.

ఈ ప్రతినిధి వర్గాలకు భారత విదేశాంగ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమల్ హుస్సేన్, పాక్ విదేశాంగ మంత్రి అజీజ్ అహమ్మద్‌లు నాయకత్వం వహించారు.

నిన్న రెండుసార్లు జరిగిన చర్చల అనంతరం, తమ తమ దేశాలకు తరలిరావలసిన పాకిస్థానీయులు, బెంగాలీలు, యుద్ధ ఖైదీలకు సంబంధించిన వివరాలను తయారు చేసేందుకు మూడు దేశాల అధికారులతో ఒక కమిటీ నియమించబడింది.

1971 యుద్ధంవల్ల ఏర్పడిన మానవతా సమస్యలపై ఒక ఒప్పందానికి వచ్చే ముందు నేటి సమావేశంలో ఈ కమిటీ నివేదిక పరిశీలించబడుతుంది.

ఈ ప్రతినిధి వర్గాలు నేటి మధ్యాహ్నం తిరిగి సమావేశ మవుతాయి.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమల్ హుస్సేన్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

త్రిదేశాధ్యక్షుల మధ్య 15 నిమిషాలపాటు చర్చలు జరిగాయి. డాకాతో బంగ్లాదేశ్ హైకమిషనర్ డాక్టర్ ఎ. ఆర్. మాలిక్ కూడా కమల్‌హుస్సేన్ వెంట వున్నారు.

పాక్ విదేశాంగ మంత్రి అజీజ్ అహ్మద్ కూడా నేటి మధ్యాహ్నం రాష్ట్రపతిని కలుసుకుంటారని భావించబడుతోంది.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

దేశ ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ వత్తిడులను అదుపు చేయటానికి సంబంధించి కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ బి. డి. పాండే, ఇతర సీనియర్ అధికారులు రూపొందించిన ఎత్తాన్ని మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటి ఆర్థిక విధాన కమిటీల సంయుక్త సమావేశం నేడు పరిశీలించింది.

అలాన్‌పోహార్‌తో పాడ్గోర్నీ భేటీ

పారిస్, ఏప్రిల్ 6

సోవియట్ యూనియన్ అధ్యక్షులు పోడ్గోర్నీ, ఫ్రాన్స్ జాతీయ అధ్యక్షులు, సెనెట్ అధ్యక్షులు అలాన్ పోహార్‌ని నిన్న కలుసుకుని, ఫ్రాన్సు పాంతీయ వ్యవస్థకి సోవియట్ ప్రజల సంతాపాన్ని తెలియచేసినట్లు టాస్ తెలియచేసింది.

ఉభయదేశాల అధ్యక్షులు జరిపిన చర్చలలో సోవియట్ యూనియన్, ఫ్రాన్స్ మధ్య సహకారాన్ని మరింతగా అభివృద్ధి పరచుకోవాలని అంగీకారానికి వచ్చారు.

ఫ్రాన్స్ జాతీయ పార్లమెంటు అధ్యక్షులు ఎడ్గార్ పాల్‌ను కలుసుకుని పోడ్గోర్నీ చర్చలు జరిపారు.

పారసెల్ దీవులకు చైనా నౌకా బలగం

సింగపూర్ ఏప్రిల్ 6

చైనాకు చెందిన మరు డ్రిస్టాయర్లు, రెండు జలాంతర్గాములు, మిసైల్ బోట్లు డిపిన్ పారసెల్ దీవులకు తరలివెళ్తున్నాయని 'టాస్' నేడు తెలిపింది

గత జనవరిలో ఆ దీవులలో ఒకదానిని చైనా ఆక్రమించిన విషయం పాఠకులకు విదితమే.

పూనాలో ప్రధాని రాక సందర్భంగా ఘర్షణలు

పోలీసులచే బాష్పవాయువు, లాఠీఛార్జి ప్రయోగం

పూనా, ఏప్రిల్ 6

ముందుగా నిర్ణయించబడిన రూటులో కాంగ్రెసు, ప్రతిపక్షపార్టీల కార్యకర్తల మధ్య నేడిక్కడ ఘర్షణలు జరిగిన ఫలితంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విమానాశ్రయంనుంచి మరొక రోడ్డుగుండా పూనా విశ్వవిద్యాలయానికి వెళ్ళవలసివచ్చింది.

ప్రజాసమూహాలు అదుపు తప్పేవరకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు లాఠీఛార్జి జరిపారు. 300 మంది దళిత పాంథర్ కార్యకర్తలు పోలీసుల పైన, కాంగ్రెసు కార్యకర్తలపైన రాళ్ళు విసిరారని, స్వాతంత్రం తెలుపుతున్న పెద్ద పెద్ద అరీలను దగ్ధం చేశారని కాంగ్రెసువర్గీయులు తెలియచేస్తున్నారు.

ఈ సందర్భం జరిగిన ఆకాశవాణి స్కూటర్ వద్ద వ్యవస్థీకరిస్తున్న డిప్యూటి పోలీసుకమిషనర్ ప్రధాని కాదు వచ్చేవరకు పరుగెత్తిరూటుమార్చారు.

దీ తో ప్రదర్శకులు రెచ్చిపోయి ఆకాశవాణి భవనంపైనుంచి రాళ్ళు విసిరారు. రిజర్వు పోలీసులు భవనానికి వెళ్ళి ప్రదర్శకులను తరిమారు.

ఈ ఘర్షణలో 50 మంది గాయపడ్డారు.

పూనా మేయరు, నిండిపోయి నాయకులు శ్రీ కాంతారాం దిసేకర్ నాయకత్వాన ప్రదర్శకులు ఎదురుకర్రల దారికేడ్లను తొలగించి వేశారు. విద్యా హాళ్‌లో ఆర్పీలను దగ్ధంచేశారని పోలీసులు తెలియచున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విమానాశ్రయం నుంచి పూనా విశ్వవిద్యాలయం అవరణ వరకు బాంబులేగా కాదులో తనకు స్వాగతం చెప్పడానికి వచ్చిన ప్రజానీకానికి అభివందనలు తెలుపుతూ వెళ్ళారు.

ప్రధాని వెళ్ళిన మార్గం పొడుపునా రెండువైపులా ప్రజలు బారులుతీరి నిలబడ్డారు. కొద్దిప్రదేశాలలో మాత్రం ఆందోళనం తప్పితే వతిక్షణాలు చెందిన కార్యకర్తలు నల్లజెండాలను ప్రదర్శించారు.

మరొక ఘటనలో పూనా మున్సిపల్ కార్పొరేషన్ చెందిన జీపును కార్పొరేషన్ ఆఫీసువద్ద దగ్ధంచేశారు.

ప్రధాని రూటు మార్చడం పేద ప్రజల ఎత్తుగడని పూనా మేయరు అన్నారు.

నేటి ఉదయమే పార్టీ కార్యకర్తలు ఎర్రకుంటలో రావడం ఘర్షణకు ప్రధాన కారణమని రాష్ట్రకాంగ్రెసు నాయకులు ఒకరు

(మిగతా 2 వ పేజీలో)

ప్రపంచ తెలుగు మహాసభ

వచ్చే ఉగాదినాడు

హైదరాబాదు, ఏప్రిల్ 6

ప్రపంచ తెలుగు మహాసభ సాంస్కృతిక ఉత్సవాలు వచ్చే ఉగాదిరోజున ఇక్కడ జరుగుతాయి

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షతన నేడిక్కడ జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు - మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు. తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు. కోటింగులు చాపులు, చీరలు, సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మి జనరల్ స్టోర్స్

జోసెంటు రోడ్డు విజయవాడ

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 7 ఆదివారం

రాక్షస కృత్యం

రాజ్యాంగం, చట్టాలు హరిజనులకు ఎన్ని "రక్షణలు" కల్పించినా, వాటిని భక్షించే పెత్తందార్లు, దోపిడిదార్ల నిరంకుశ విధానాలను కూకటివేళ్ళతో పెళ్ళగించే సామాజిక విప్లవ సూర్యులు రాందే హరిజనులకు సాంఘిక న్యాయం సిద్ధించటంకల్ల, ఉత్తర ప్రదేశ్ లోని గోండాజిల్లాలో అచల్‌నగర్ భయానక ఘటనలు ఎంతటి కర్కశ హృదయులనైనా వివలితం చేస్తాయి.

మాజీ జమీందార్లు, కాంగ్రెస్ కర్రలు, డబ్బులు విరజిమ్మి తవ్వి తాగించిన 300 మంది గూండాలు తుపాకులు, ఇతర మారణాయుధాలతో అచల్‌నగర్ లోని హరిజనవాడ ప్రాంతంపై దాడిచేసి, సమస్తం దోచేసి, చివరకు హరిజనుల ఇండ్లన్నిటిని అగ్గిబుగ్గిలం చేసారు. కట్టుబట్టలతో పారిపోయిన హరిజనులు పారిపోగా, కొంత మంది యువతులను బలత్కారంగా బంధించి మానభంగం చేసారు. ఇప్పటికీ 25 మంది జాడ తెలియడంలేదు. హరిజనవాడ దహనకాండలో ఒక కొలుదు సజీవదహనమయినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. భూస్వాములు జరిపిన యీ రాక్షస కృత్యాలు, పోలీసుల ఎదుట వారి రక్షణతో పథకం ప్రకారం జరిగినట్లు ఆ ప్రాంతం పర్యటించిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి చెజ్జీలాల్ గోధి కమ్యూనిస్టు నాయకుడు చికాలాల్ వెల్లడించారు.

ఇంతకూ హరిజనులు చేసిన నేరమేమిటి?

గ్రామపంచాయతీ భూమిని భూస్వాములైన కాంగ్రెస్ ఆక్రమించుకోగా, భూమిలేని నిరుపేదలు, హరిజనులు, ఆ భూమిని తమకు పంచాలని కొంతకాలంగా తీవ్ర ఆందోళన చేస్తున్నారు. పైగా మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ బలపరచిన జనసంఘ్ అభ్యర్థికి వ్యతిరేకంగా హరిజనులు ఓటు చేశారు. తమ మాటను ఖాతరు చేయవందుకు, పైగా భూ ఆక్రమణ ఆందోళన సాగిస్తున్నందుకుగంగ వెర్రులెత్తిన భూస్వాములు, స్థానిక పోలీసుస్టేషను అధికార్లతో కుట్రచేసి ఈ మహాదారుణానికి ఒడిగట్టారు. ఈ సంవత్సరం జనవరిలో ఇదే గ్రామంలో హరిజనులపై భూస్వాములు దాడిచేసి కొన్ని ఇళ్లను తగులబెట్టారు. అప్పటినుండి ఆ ప్రాంతంలో ఉన్న ఇదోక్ పోలీసుస్టేషను అధికార్లు భూస్వాములతో కలసి హరిజనులను హింసించుతూనే ఉన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి వచ్చిన పి. ఎ. సి దళాలను సైతం హర్షి[illegible] హరిజనులు తమసొంత భూములలో ఉన్న పంట[illegible] అనుమతి ఇవ్వలేదు హరిజనులకు అండగా నిలిచిన కమ్యూనిస్టు కార్యకర్తల ఇళ్ళను దోచేయటం, దారికాచి కొట్టటం జరిగింది

ఇట్టి దారుణ కృత్యాలకు పాల్పడిన పోలీసు అధికార్లను సస్పెండ్ చేస్తూ ముఖ్యమంత్రి బహుగుణ ఉత్తరువులు జారీచేయటంతోపాటు మొత్తం ఘటనలపై న్యాయవిచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి.

ఒంగోలులో పి.జి. సెంటర్ సిగరెట్ ఫ్యాక్టరీ

ప్రకాశంజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో డిమాండ్

ఒంగోలు, ఏప్రిల్ 4 కార్యదర్శి నివేదిక విడుదల

ఒంగోలులో పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టాలని, సిగరెట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రకాశంజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభలు మార్చి 30 31 తేదీలలో ఒంగోలులో జరిగాయి. జిల్లాలోని వివిధ కళాశాలలనుండి, హైస్కూళ్ళనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 25 మంది విద్యార్థినులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

ముందుగా ప్రదేశ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అహ్వానసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. రామస్వామి స్వాగతం చెప్పారు.

తమిళనాడు విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మాణిక్యం మహాసభను ప్రారంభించారు. శ్రీయుతులు డి. ఎం. నటరాజన్, కె. రవి, కె. భాస్కరరెడ్డి, పి. రామచంద్రరావు, యు. ఆదిమోజీరాజు అధ్యక్షవర్గంగా, శ్రీయుతులు తాళ్ళూరి. వెంకయ్య జి. వి. కృష్ణ, ఎ వెంకటస్వామి, ఐ నరసింహారావు, డి. మాకొండాయుడు బి, హనుమంతరావు, టి. రామ్మోహన్ రావు పాఠధ్య సంపంగా వ్యవహరించారు.

కళాశాల లెక్చరర్ శ్రీ కామేశ్వర రావు, ఎ.వి.ఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ దేవిడ్, జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు, జానపదకళాకారులు శ్రీ దివి కరికరయ్య, ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ టి. వి. జగన్నాథరావు, వివిధ నాట్యకారులు మారి పద్మిని తదితరులు సందేశాలిచ్చారు.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. నాగేశ్వరరావు. కార్యదర్శి శ్రీ కె. నారాయణ, ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ స్టాలిన్‌బాబు రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమం, విద్యార్థుల కర్తవ్యాలు గురించి మాట్లాడారు. నెల్లూరు పి. ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ పట్టాభి రామిరెడ్డికూడా ప్రసంగించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య ఆయనకి ప్రారంభోత్సవం చేశారు.

కార్యదర్శి నివేదిక విడుదల చేస్తూ ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు జరిపిన పోరాటాలను, సాధించిన విజయాలను వివరించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఫెడరేషన్ పోటీచేసిన స్థానాలు, అందులో విజయం సాధించిన అభ్యర్థుల పేర్లు తెలిపారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో జరిపిన పోరాటాలు, ఆందోళనలు, ఉద్యమాలు, ఫలితాలు వివరించారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో పి.జి. సెంటర్ పెట్టాలని, సిగరెట్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రకాశంజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభలు మార్చి 30 31 తేదీలలో ఒంగోలులో జరిగాయి. జిల్లాలోని వివిధ కళాశాలలనుండి, హైస్కూళ్ళనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 25 మంది విద్యార్థినులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

ముందుగా ప్రదేశ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. రామస్వామి స్వాగతం చెప్పారు.

తమిళనాడు విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మాణిక్యం మహాసభను ప్రారంభించారు. శ్రీయుతులు డి. ఎం. నటరాజన్, కె. రవి, కె. భాస్కరరెడ్డి, పి. రామచంద్రరావు, యు. ఆదిమోజీరాజు అధ్యక్షవర్గంగా, శ్రీయుతులు తాళ్ళూరి. వెంకయ్య జి. వి. కృష్ణ, ఎ వెంకటస్వామి, ఐ నరసింహారావు, డి. మాకొండాయుడు బి, హనుమంతరావు, టి. రామ్మోహన్ రావు పాఠధ్య సంపంగా వ్యవహరించారు.

కళాశాల లెక్చరర్ శ్రీ కామేశ్వర రావు, ఎ.వి.ఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ దేవిడ్, జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు, జానపదకళాకారులు శ్రీ దివి కరికరయ్య, ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ టి. వి. జగన్నాథరావు, వివిధ నాట్యకారులు మారి పద్మిని తదితరులు సందేశాలిచ్చారు.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. నాగేశ్వరరావు. కార్యదర్శి శ్రీ కె. నారాయణ, ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ స్టాలిన్‌బాబు రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమం, విద్యార్థుల కర్తవ్యాలు గురించి మాట్లాడారు. నెల్లూరు పి. ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ పట్టాభి రామిరెడ్డికూడా ప్రసంగించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య ఆయనకి ప్రారంభోత్సవం చేశారు.

తర్వాత అనంతరం శ్రీ డి. ఎం. నటరాజన్ అధ్యక్షులుగా, శ్రీయుతులు ఎ వెంకటస్వామి, కె భాస్కరరెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ ఆర్. వెంకయ్య కార్యదర్శిగా శ్రీ జి. వి. కృష్ణ సహాయ కార్యదర్శిగా, మరో 9 మంది కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

వక్తృత్వ, వ్యాస రచన పోటీలు

30 వ తేదీన కాలేజీ విద్యార్థులకు "సోషలిస్టుదేశాలు పొరుగు దేశాలకు వాటి సహకారం" అనే అంశంపై వక్తృత్వ పోటీ, "నిరుద్యోగ సమస్య - పరిష్కార మార్గాలు" అనే అంశంపై వ్యాసరచన పోటీ. హైస్కూలు విద్యార్థులకు "మూఢ నమ్మకాలు - వాటి దుష్పరిణామాలు" అనే అంశంపై వక్తృత్వ పోటీ "విద్యార్థులు - సంఘ సేవ" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి

గెలుపొందిన వారికి 31 వ తేదీ రాత్రి సభలో శ్రీ దివి శంకరయ్య బహుమతి ప్రదానం చేశారు.

రెండు రోజులు కాలేజి విద్యార్థులచే "మనిషి దాసకూడదు" "లవ్ దాటిర్" నుడి గుంపం అనే నాటికలు ప్రదర్శింప బడ్డాయి.

శ్రీ మాణిక్యారావు ఎన్నికల కార్యాలయం ప్రారంభం

గుంటూరు, ఏప్రిల్ 4

గుంటూరు ప్రకాశం ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎం. జి. మాణిక్యారావు ఎన్నికల కార్యాలయాన్ని మార్చి 31 న గుంటూరు కొత్తపేటలో (జి010 రామారావు మున్సిపల్ హైస్కూలు ఎదురుగా) ప్రారంభించారు.

హిందూ కళాశాల ఆంగ్ల భాషాధ్యాపకులు శ్రీ టి. ఏ. జి. కృష్ణమూర్తి యీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

అమెరికా చర్యకు విజయవాడ సభ నిరసన

విజయవాడ, ఏప్రిల్ 5

లిబియా గగనతలంలో అమెరికా వైమానిక స్థావరాన్ని ఏర్పాటు చేయడం భారత ఖండంతో ప్రపంచానికి ప్రమాదకరం కాగలదని నేడు సాయంత్రం యిక్కడ జరిగిన సభలో ప్రసంగించిన వక్తలు ఆందోళన ప్రకటించారు.

పట్టణ ఇన్కమ్ పన్ను కార్యాలయం ఎదుట పట్టణ శాంతి, సహకార పరిషత్ ఆధ్వర్యాన "అసియాటారం" ప్రారంభం సందర్భంగా నేడు సభ జరిగింది.

విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు అసియా వారాన్ని ప్రారంభిస్తూ అభివృద్ధి, శాంతిలను నెరవేయవలసిన, వీటికి ఏ ఒక్కటి లోపించినా రెండవది వుండదని అన్నారు.

గుంటూరులో

అసియాదేశాల శాంతిని విచ్ఛిన్నం చేసే దానికి సామ్రాజ్యవాద దేశాలు ఎన్నుకున్న మార్గాలను భగ్నం చేయడానికి ఉమ్మడి భద్రతా వ్యవస్థను నెలకొల్పుకోవాలని నేడు యిక్కడి అసియా వారోత్సవ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగించిన పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

సభకు శ్రీ హనుమన్ ప్రసాద్ అధ్యక్షత వహించారు :

సభలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ బొడ్డు సుబ్బారెడ్డి, గురజాల గ్రామ ఇన్కమ్ అధ్యక్షులు శ్రీ గుర్రం వీరారెడ్డి, విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ వాగేశ్వరరావు, సర్వరావు సిట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్, శ్రీ ఎస్ వెంకటేశ్వరరావు గుంటూరు బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటి కన్వీనరు శ్రీ సూర్యనారాయణ, విజయవాడ ఇన్కమ్ నాయకులు శ్రీ కిలారు శ్రీనివాసమూర్తి ప్రభృతులు ప్రసంగించారు

ఎట్టా శాంతిసంఘం నాయకులు శ్రీ డి. వి అప్పారావు వందనసమర్పణతో సభ ముగిసింది

జయప్రకాష్‌పై 9మంది యం.పి. ల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

హింసను, అరాజకాన్ని రెచ్చగొట్టే శక్తులను శ్రీ జయప్రకాష్ నారాయణ్ బహిరంగంగా బలపరుస్తున్నారని రద్దుఅయిన కాంగ్రెస్ పోషిస్తు పోరం సభ్యుడు, కాంగ్రెస్ పార్లమెంటుసభ్యుడు 9 మందినేడు విమర్శించారు.

తన వాదనను సమర్థించుకోవడానికి మహాత్మాగాంధి పేరును శ్రీ జయప్రకాష్ నారాయణ్ పేర్కొనడం విపరీతమని వారు అన్నారు.

దేశంలో 27,645 గర్భస్రావాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

1973 ఏప్రిల్‌నుండి డిసెంబరు వరకు వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 1971 గర్భస్రావాల చట్టం క్రింద మొత్తం 27,645 గర్భస్రావాలు చేయబడినట్లు తెలియచేయబడింది

1972 - 73 వ సంవత్సరం అదేకాలంలో 11,907 గర్భస్రావాలు మాత్రమే జరిగాయి

గర్భస్రావాలలో అన్ని రాష్ట్రాలకంటే మహారాష్ట్రం అగ్రతాంబూలం; అక్కడ మొత్తం 9,145 గర్భస్రావాలు జరిగాయి. తమిళనాడులో 4,438. ఢిల్లీలో 2,203 గర్భస్రావాలు జరిగాయి. 1972 73 వ సంవత్సరంలో కూడా పై మూడు రాష్ట్రాలలోనే అత్యధిక సంఖ్యలో గర్భస్రావాలు చేయబడ్డాయి

1972-73 లో మహారాష్ట్రలో 7,255, తమిళనాడులో 4 327, ఢిల్లీలో 2 810 గర్భస్రావాలు జరిగగా, భారతదేశం మొత్తంపైన 23,658 గర్భస్రావాలు జరిగాయి.

ఇబ్రహీం పట్నంలో టెలిప్రింటర్ సౌకర్యం

విజయవాడ, ఏప్రిల్ 6

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రెండ్రోజుకు వస్తున్న సందర్భంగా ఇబ్రహీం పట్నములో సత్యక్షర తపాలా, టెలిగ్రాఫుల ఏర్పాటు చేశారు.

పత్రికలవారి నిమిత్తం టెలి ప్రింటర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రెస్ రూంను కూడ ఏర్పాటు చేస్తున్నారు.

నౌకా పరిశ్రమ అధునీకరణ

బొంబాయి, ఏప్రిల్ 5

ఇతర ప్రపంచ దేశాలతో సమానంగా భారత తీరప్రాంత వాణిజ్యాన్ని పెంపు చేసేందుకు వీలుగా నౌకా పరిశ్రమను అధునీకరించాల్సిందిగా ఉపాధ్యక్షుడు శ్రీ జి. యస్. ఎఫ్ నేడు పిలుపునిచ్చారు

ఆసియా తీరప్రాంత 11 వ ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు

వచ్చే [illegible] సంవత్సరాలలో దేశంలోని ప్రధాన రేవుల ద్వారా జరిగే రవాణా రెట్టింపు కాగలదని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ లక్ష్యం సాధించాలంటే దీని రేవులను ఆధునీకరించాల్సిన్నారు.

నౌకా పరిశ్రమను ఇటీవల సంవత్సరాలలో సాధించిన పురోగతిపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

ఢిల్లీ ఒప్పందం అమల్లో పురోగతి

భారత, బంగ్లా, పాక్‌ల త్రైపాక్షిక సమావేశంలో సమీక్ష

న్యూఢిల్లీ ఏప్రిల్ 5

ఢిల్లీ ఒప్పందం అమలులో సాధించిన ప్రగతిని నేడిక్కడ జరిగిన భారత, బంగ్లా, పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల సమావేశం సమీక్షించింది. ఒప్పందంక్రింద తీసుకోవలసిన చర్యలను పరిశీలించింది.

చర్చలు స్నేహపూరిత వాతావరణంలో జరిగాయి.

అంతకుముందు భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి, పాక్ విదేశాంగ మంత్రుతో విడివిడిగా చర్చలు జరిపారు. గత రాత్రి బంగ్లా, పాక్ విదేశాంగ మంత్రుల మధ్య చర్చలు జరిగాయి.

సమావేశం రేపు కొనసాగుతుంది. ఈలోగా మూడు దేశాలకు చెందిన అధికారులు కొన్ని అంశాలు పరిశీలించిన వివరాలపై చర్చలు జరుపుతారు.

రెండు దినాలుగా నేడు చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మూడు దేశాల తరపున భారత ప్రతినిధి వి లేకదుంతో మాట్లాడుతూ పై విషయాలను తెలియచేశారు. అయితే మూడు దేశాల అధికారులు చర్చించే అంశాలేమిటో ఆయన వివరించలేదు మూడుదేశాలమధ్య త్రైపాక్షిక మార్చిచికి సంబంధించిన అంశాలపై అధికారులు చర్చించ వచ్చునని తెలియస్తున్నది

ఈ సంవత్సరం మార్చి 17 నాటికి భారత దేశం 74084 మంది పాక్‌యుద్ధ బైదీలను, పౌరులను పాకిస్తాన్‌కు పంపింది. పాకిస్తాను నుండి లక్ష 10 వేల 904 మంది బంగాలీలు బంగ్లాదేశ్‌కు వెళ్ళారు. బంగ్లాదేశ్ నుండి 63564 మంది పాక్ జాతీయులు పాకిస్తాన్‌కు వెళ్ళారు

భారత్‌నుండి యుద్ధబైదీలు, బంగ్లాదేశ్ నుండి పాక్ పౌరుల తరలింపు సజావుగా కొనసాగుతున్నది అయితే పాకిస్తాన్ మాత్రం కొన్ని అవరోధాలు కల్పిస్తున్నందువల్ల బంగ్లాదేశ్‌నుండి పాక్ పౌరుల తరలింపు మందకొడిగా జరుగుతున్నది

చర్చలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గానికి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వం వహించారు ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ పి. యన్. ధార్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్, విదేశాంగశాఖలోని పాక్ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి శ్రీ ఆలోక్‌సిన్‌లు భారత ప్రతినిధివర్గంలో వున్నారు.

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి నాయకత్వాన చర్చలలో పాల్గొన్న బంగ్లా ప్రతినిధివర్గంలో విదేశాంగశాఖ శాశ్వతిక కార్యదర్శి శ్రీ పత్రుద్దీన్ అలీ అహమ్మద్, డైరెక్టర్ జనరల్ మొదలైన తదితరులున్నారు.

పాక్ ప్రతినిధి వర్గంలో విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆజీజ్ అహమ్మద్‌తోపాటు విదేశాంగశాఖ కార్యదర్శి అశాహీ, డైరెక్టర్ జనరల్ అబ్దుల్ సత్తార్ తదితరులు వున్నారు

ప్రధానితో పాక్ ప్రతినిధివర్గం నాయకుల చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో పాక్ ప్రతినిధివర్గం నాయకులు ఆజీజ్ అహ్మద్ నేటి మధ్యాహ్నం చర్చలు జరిపారు. చర్చలు 15 నిముషాలపాటు సాగాయి

అనంతరం పాక్ విదేశాంగ కార్యదర్శి అశాహీ ఉన్నారు

ప్రధానితో చర్చలు జరిపే సమయంలో ప్రధాని సచివాలయం కార్యదర్శి శ్రీ పి. యన్. ధార్ ఉన్నారు

ప్రధానితో జరిగిన చర్చల వివరాలను పత్రికా విలేకరులకు వెల్లడించడానికి ఆజీజ్ అహ్మద్ నిరాకరించారు.

ఆలమూరులో రిక్షా కార్మికుల ప్రదర్శన

ఆలమూరు, ఏప్రిల్ 4

ప్రదేశ్ రిక్షా కార్మిక సమస్యలు పరిష్కరించి ఆలమూరులో రిక్షా కార్మికులు మార్చి 27 వ ప్రదర్శన జరిపి తహశీల్దారుకు, ఇండియన్ బ్యాంకు ఏజెంటుకు మెమొరాండా లిచ్చారు. ఆరోజంతా సమ్మె చేశారు.

శ్రీయుతులు దాసం భోజమ్మ, మట్టా మునయ్యల నాయకత్వాన యీకార్యక్రమం జరిగింది. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో రిక్షా కార్మిక సమస్యలు, అరికట్టడం గురించి తాలూకా కమ్యూనిస్టు సమితి సహకారం కార్యదర్శి శ్రీ జె. వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

పార్టీ బహిరంగసభ

ఆలమూరులో గ్రామ కమ్యూనిస్టులు మహాసభ సందర్భంగా మార్చి 28న శ్రీ కె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ దేశ రాజకీయ ఆర్థిక పరిస్థితి, పోరాటాల అవసరతను వివరించారు. సభలో శ్రీ పాతర్ల సదరామప్పు, శ్రీ జె. వి. సూర్యనారాయణమూర్తి కూడా ప్రసంగించారు

అనంతరం బాబూరావు మాస్టార్ దళం దళంవారు "అల్లూరి సీతారామరాజు" బుర్రకథ చెప్పారు

నర్సిపూడిలో

ఆలమూరు తాలూకా నర్సిపూడిలో గ్రామ కమ్యూనిస్టుల మహాసభ సందర్భంగా శ్రీ ఎస్ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో దేశ రాజకీయ పరిస్థితి, అవినీతి, పోరాటావశ్యకత గురించి శ్రీయుతులు ముళ్ళపూడి సూర్యనారాయణ, పాతర్ల సదరామప్పు ప్రసంగించారు

ఆలమూరు, నర్సిపూడి గ్రామాల్లో పార్టీ నిధి వసూలు

ఆలమూరు గ్రామంలో రెండు రోజుల్లో రు. 500 పార్టీ నిధి వసూలు చేశారు. రు. 150 వాగ్దానాలొచ్చాయి మొత్తం రు. 120, వసూలు చేయాలని కృషి చేస్తున్నారు

నర్సిపూడి గ్రామంలో రు. 200 పార్టీ నిధి వసూలు చేశారు. సామాన్య ప్రజాపీకరం, రైతాంగం ఎంతో ఉత్సాహంతో పార్టీ నిధికి విరాళాలిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులు ముళ్ళపూడి సూర్యనారాయణ, పాతర్ల సదరామప్పు, జె వి. వి. సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

పోటీ నుండి 21 మంది ఉపసంహరణ

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఆంధ్రప్రదేశ్‌లో 8 శాసనసభ స్థానాలకు జరిగే ఉపఎన్నికల్లో 36 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు.

నేటితో ఉపసంహరణ గడువు ముగిసింది. పోలింగ్ ఏప్రిల్ 28 వ తేదీన జరుగుతుంది. మొత్తం 57 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది ఉపసంహరించుకొన్నారు.

బీహార్‌లో సైన్యానికి హెచ్చరిక

వివిధరాష్ట్రాలనుండి ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు పాట్నా రాక

పాట్నా, ఏప్రిల్ 5

ఏప్రిల్ 9 వ తేదీ నుండి "ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింప చేయాలనికి" రెండవదశ ఆందోళనను ప్రారంభించాలని విద్యార్థులు నిర్ణయించినందున ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని సైన్యాన్ని బీహార్ ప్రభుత్వం నేడు హెచ్చరించింది. సాధారణ పరిస్థితులు నెలకొన్నందున మార్చి 26 వ తేదీనే సైన్యాన్ని బారక్‌లో వుండాలని ఆదేశించారు.

మంత్రివర్గం ప్రత్యేక సమావేశంలో నేడు పై నిర్ణయాన్ని తీసుకున్నారు.

ప్రతిజిల్లాలో కేంద్ర రిజర్వు పోలీసులను సరిహద్దు భద్రతా దళాలను వుంచినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆర్. యస్. యస్. కార్యకర్తల రాక

ప్రతిరోజు పరిస్థితి సమీక్షించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. రాష్ట్ర ఎస్. బి. డి. తీసికొనిన నివేదికనుబట్టి పొరుగు రాష్ట్రాలనుండి ఆర్. యస్ యస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాట్నాకు చేరుకొని, అక్కడనుండి జిల్లాకు కేంద్రాలకు వెళుతున్నట్లు తెలుస్తున్నది.

ఆందోళనరెండవదశలో జిల్లాలలో పెద్ద ఎత్తునఆల్లర్లు జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా విద్యార్థుల కార్యాచరణ కమిటి నేడు "విరసన నిరసన" పాటించింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో నల్లజెండాలను ఎగురవేశారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

పాట్నా, ఏప్రిల్ 5

అందరూ గుండెతనాన్ని అన్ని స్థాయిల్లోను నిర్మూలించుటకు మార్గాలను సూచించవలసిందిగాను బీహార్ ముఖ్యమంత్రి శ్రీఅబ్దుల్‌ఘఫూర్ విద్యార్థి ఆందోళన నిర్వాహకులను సానుభూతిపరులను నేడిక్కడికి కోరారు

ప్రభుత్వానికి రెండువారాలు గడువు ఇవ్వాలని కూడా ఆయన కోరారు.

ఆందోళనముందు విద్యార్థులు ఆందోళనను బలపరుస్తూ నినాదాలు జరిపిన పాట్నా యూనివర్సిటి టీచర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు అందరూ కలిసి తమన్ని నిర్మూలించుటకు సూచనలు చేయండి రెండువారాలు ఆందోళన విరమించండి. ప్రభుత్వం దర్యాప్తు తీసుకుంటుంది అని ఆయన హామీయిచ్చారు.

వాడుకభాషఅమలు పట్ల అభినందనలు

నెల్లూరు, ఏప్రిల్ 4

వాడుకభాషను ప్రవేశపెట్టి పరిశోధక తీర్మానాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ ఆమోదించినందుకు అభినందిస్తూ కడపజిల్లా అభ్యుదయ రచయితల సంఘం తీర్మానించింది.

కడపజిల్లా అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గం మార్చి 31 న శ్రీ వై.సి.వి. రెడ్డి అధ్యక్షతన సమావేశమై పై తీర్మానం చేసింది

పాత్యాంశాల స్వరూప స్వభావాల్లో వ్యూహాల్లో కష్టం ప్రభావానికి విస్పష్టంగా పత్వరమే సమూలమైన మార్పులు తీసుకురావాలని, లౌకిక ప్రజాస్వామ్య, అసమిక ప్రగతికించమైన అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని, అప్పుడు మాత్రమే విశ్వవిద్యాలయాల్లో వాడుక భాషను ప్రవేశపెట్టిన ప్రయోజనం కలుగుతుందని కార్యవర్గం తీర్మానించింది.

రైల్వే సిబ్బంది ప్రతినిధులతో రమునాధ రెడ్డిచర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భారత రైల్వేలలో పార్శ్వతిక సమ్మెను నివారించడానికి రైల్వే ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రమునాధరెడ్డి నేడు చర్చలు ప్రారంభించారు

శ్రీ రెడ్డి నేడు ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు శ్రీ యస్. ఎ. దాంగే శ్రీయుతిపార్వతి కృష్ణన్, వేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ నాయకులు శ్రీయుతులు ఎ. పి. శర్మ, బుల్కర్, ఆల్‌ఇండియా లోకోమెన్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు శ్రీ రత్నవేలు తదితరులతో విడివిడిగా చర్చలు జరిపారు

ఏప్రిల్ 8 వ తేదీన శ్రీ రెడ్డి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తదితరులతో చర్చలు జరుపుతారు.

రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా అమెరికాలోనే శ్రీ రమునాధరెడ్డి చర్చలు ప్రారంభించారు.

ఆంధ్రకు అదనపు ఎరువుల అవశ్యకత

ఆర్థిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఎక్కువగా ఎరువులు కేటాయించాలనీ, కేరళ ఆంధ్రప్రదేశ్‌లమధ్య పైప్ లైను వాణిజ్యాన్ని ప్రోత్సహించే పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత ఆహార సంక్షోభ పరిస్థితిని మార్చు చెయ్యాలని ఆర్థికమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడిక్కడ చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం దరం పెరుగుదల కారణంగా ఉద్యోగుల వేతనాలను అస్తవ్యస్తం పెంచతోంది దాని ప్రభావాన్ని రాష్ట్రాలు ఎదుర్కొనవలసి వస్తుంది, అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలపాటు ఆ మేరకు దెబ్బతిని పోతున్నాయని చెప్పారు.

ఎం.పి లు యీ సమస్యలపై కేంద్రంతో ప్రస్తావించాలని ఆయన శ్రీ యస్. వి. పి. పట్టాభిరామారావునైనా తిరిగి చెప్పారు.

ఆంధ్రలో అదనపు ఇరవై లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించిందనీ, అందులో 3 లక్షల టన్నులు కేంద్రానికి యివ్వడం జరిగిందనీ అన్నారు

తూర్పుగోదావరిజిల్లాలో చౌకధరల డిపోలకు కేటాయింపులను గురించి చెబుతూ లోగడ యిచ్చే 100 టన్నుల ఆహార ధాన్యాలకోటా యిప్పుడు పెంచి 500 టన్నులకు పెంచడం జరిగిందని మంత్రి చెప్పారు.

విజయవాడ, ఏప్రిల్ 4

రక్షకుల సేవాసంఘ రాష్ట్ర మహాసభలు మే 11, 12

సామర్లకోట మున్సిపల్ ఆఫీసు

టెండరు నోటీసు

Roc. No. 1149/74 C 1

ఈ దిగువ నుదహరించిన సామానులు 1974-75 సంవత్సరమునకు సామర్లకోట మున్సిపాలిటీకి సప్లయి చేయుటకు 20—4—1974 తేదీ సాయంకాలము 4 గంటలవరకు సీలుపేయుండిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పెట్టదలచిన వారు యీక్రింద నుదహరించిన నిబంధనలను దరవాస్తు మున్సిపల్ ఆఫీసులో ఇచ్చి, నిర్ణీత టెండరు షెడ్యూలు ఫారములో ఎకౌంటులో మున్సిపల్ కమీషనర్ అండ్ స్పెషలాఫీసరు వారికి గాని లేక వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవలెను. సకాలములో వచ్చిన టెండర్లు ఆఫీసు రోజున పాయంకాలము 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును

వరుస నెం.	వివరము	చెల్లించవలసిన ధరావత్తు
(1)	(2)	(3)
1.	పారిశుద్ధ్యపు పనిముట్లు	రూ. 100 00
2.	స్వచ్ఛమైన కొబ్బరినూనె మరియు 561 నెం. గల 1/2 బాడి పట్టులు	200.00
3.	స్టేషనరీ సామాను మరియు టైపు రైటింగు మరియు డూప్లికేటింగు సామానులు	100.00
4.	ఏంటింగు మరియు వైండింగు వర్కు	25.00
5.	పట్టణ పారిశుద్ధ్యమునకు కావలసిన చిత్త బిందు, ఎద్దులు, బండి రైవర్లతోసహా	25.00
6.	పశోమియోపతి మందులు సరఫరాచేయుటకు	50,00
7.	గ్రౌరెలు మరియు సేకలు కలేగాలో 1974 75 సంవత్సరమునకు వీధులు వగైరా చేసు కొను హక్కు.	50.00

పై ఏడవ ఐటమునకు తప్ప మిగిలిన ఐటములకు నిర్ణీత టెండరు షెడ్యూలు ఫారంలో టెండర్లను ఎకౌంటులో దాఖలు చేయవలెను టెండరు షెడ్యూలును రూ. 2/- లు మున్సిపల్ ఆఫీసులో చెల్లించి 20—4—1974 తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు పొందవచ్చును. ఇతర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం.) పి. సూర్యనారాయణ,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు,
సామర్లకోట మున్సిపాలిటీ.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

నెం. 8/73-74

ఈ క్రింది పనులకు పి. డబ్లు. డి. (ఆర్ & బి) రైల్వేలు, మున్సిపాలిటీలలో రిజిష్టరైన కాంట్రాక్టర్లనుండి టెండర్లు పిలవేసిన కనస్ట్రక్టివ్ ఇంజనీర్, ఎ. పి. యస్. ఆర్. టి. సి. విజయవాడ 2 వారిచే కోరబడుచున్నవి టెండర్లు వారి ఆఫీసులో యీక్రింద తెలియజేయబడిన తేదీలలో పాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు పాయంత్రము 3.30 గంటలకు తెరువబడును టెండరు షెడ్యూళ్ళు క్రింది వంతకంద్వారా ఆఫీసులో 15—4—1974 నుండి లభించును.

వరుస నెం.	పని పేరు	జిల్లా పేరు	అంచనా విలువ	టెండరు షెడ్యూలు అరిదు	టెండరు తెరచు తేదీ
1.	నందిగామలో బస్ స్టేషన్ బిల్డింగ్ నిర్మాణం	కె 2	1,880/-	6 00	22.4.74
2.	నందిగామ బస్ స్టేషన్ యార్డుకు లెవెలింగ్ రోలింగ్ చేయుట	కె 2	700/-	6.00	22.4.74
3.	విజయవాడ విద్యాధరపురం లోని రీజియన్ వర్క్‌షాప్స్ ప్రైవింగ్ స్కూల్, స్టాఫ్ క్వార్టర్లకు ప్రపోజ్ చెయబడిన డిస్పోజల్ ట్రెంచెస్ స్కీము	కె 2	350/-	6 00	22 4.74
4.	విజయవాడ విద్యాధరపురం లోని రీజియన్ వర్క్‌షాపులో బాయిస్ వాషింగ్, క్లీనింగ్‌కు మరియు లాడీ స్ప్రేయింగ్ మరియు వాషింగ్‌కొరకు 50'x40'అ షెడ్డుల నిర్మాణము	కె 2	1,760/-	6 00	22.4 74
5.	మిర్యాలగూడలో గ్రౌండ్ ఫ్లోర్‌లో బస్ స్టేషన్, ఫస్ట్ ఫ్లోర్‌లో క్యాంటీన్ నిర్మాణము	కె 2	4 015/-	6.00	22.4.74
6.	మిర్యాలగూడ బస్ స్టేషన్ యార్డు రోలింగ్, మెటలింగ్	కె 2	2,370/-	6.00	22 4.74
7.	మిర్యాలగూడ బస్ స్టేషన్‌కు 4'-0" ఎత్తు కాంపౌండ్ వాల్ నిర్మాణము	కె 2	675/-	6 00	22.4.74
8.	మిర్యాలగూడ బస్ స్టేషన్‌కు లావెటరీలు, యూరినల్స్, పబ్లిక్ టాంక్ నిర్మాణము	కె 2	480/-	6.00	22 4.74

ఆర్. టి. సి. లో రిజిస్టరు కాని కాంట్రాక్టర్లు కూడ టెండరు పెట్టవచ్చును అయితే టెండరు ఫారములు కొనేముందు పాల్పెన్సీ, అనుభవం, ఫినాంటాక్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు దాఖలుచేసి నిజమని చేయించుకొన వచ్చును. ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్‌ను యీ ఆఫీసులో ఎలిచేసే ఏ రోజునైనా పాయంత్రం 12.30 లోపల సగటుగా చెల్లించాలి. చెక్కులు అంగీకరించబడవు ఇయం డి లేని టెండర్లు అంగీకరించబడవు టెండర్లు ఎట్టి కారణము తెలుపకనే తేదీ మార్చుటకు లేదా వాయిదా వేయుటకు యీ క్రింది వంతకం దారునికి హక్కుకలదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
విజయవాడ

రద్దు ఇనుము దిగుమతికి చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

విద్యాదాలను పనికివచ్చే ఉక్కు ఎగుమతులను పెంచడానికిగాను కేంద్ర ప్రభుత్వం రద్దు ఇనుమును దిగుమతి చేసుకోవడం త్వరలో ప్రారంభిస్తుందని ఉక్కు, గనుల శాఖమంత్రి శ్రీ కె డి మాలవ్యా నేడిక్కడ తెలిపారు

ప్రభుత్వం ఈ విషయంలో కొద్దిరోజుల్లో నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

భారత ఇంజనీరింగ్ అసోసియేషన్ 41వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ విద్యాదాలకు పనికివచ్చే ఉక్కు ఎగుమతికి సహాయపడేందుకు దేశంలో రద్దు ఇనుము ఉత్పత్తిని అధికంగా చేయాల్సి వుందని అన్నారు.

దేశంలో ఇందనపు సంక్షోభాన్ని ప్రస్తావించి, అది కృత్రిమమైనది రాజకీయ దురుద్దేశ్యంతో సృష్టించబడిందని అయితే వచ్చే రెండు, మూడుసంవత్సరాల్లో ప్రత్యామ్నాయ ఇందనపు వనరులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.

పంత్ ఆసుపతిలో కృష్ణమీనన్ చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణ మీనన్ అండన నుండి నేడిక్కడకు రాగానే పంత్ ఆసుపత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం చేరారు.

ఏజెంట్లు కావలెను

1975 బొమ్మల క్యాలెండర్లు 180 డిజైన్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఎజెంట్లు కావలెను. 35% కమిషన్ యివ్వబడును. ఉచిత వివరాలకు వ్రాయండి

JANKI CALENDAR CORPN.
P. B. 209.
SIVAKASI.

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్తప్రయోగం, అవయవము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టం వుపుంసకత్వము, ఉబ్బసము, కుష్టు, బొల్లి, దుర్మార్గాలు కడుపునొప్పి, చెవుడు పోస్టు ద్వారా కూడా చికిత్స చేయబడును.

శ్రీబాలాజీవైద్యశాల, డా॥దేవర
టి.వి. రోడ్, ఫోన్: 551 తెనాలి,
బ్రాంచి: 9-డి కేశవ స్ట్రీట్, మద్రాసు-17

EDUCATIONAL

Account Test (Andhra Pradesh)Previous years Questions with Answers and Guides for: Part I, II; Executive Officers & P.W.D. Officers' Tests available. Prospectus free. Account Test Institute 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

ఉపాధ్యాయులు కావలెను

(ప్రభుత్వంతోసంబంధంలేనివిద్యాసంస్థ)

1. 4 వ తరగతి వరకు బోధించుటకు పెకండరి గ్రేడు, P. E. T. లేక ట్యూషన్సు చెప్పు అనుభవము గల (ట్రైనింగు కాని వారైనను) ఉపాధ్యాయులు.
2. (1) B. Ed (2) M.A (ఇంగ్లీషు), M. Sc (సైన్సు, లెక్కలు, ఇయాలజీ) (3) తెలుగు ఉపాధ్యాయులు (రిటైర్డు అయినవారు, నూతనముగా డిగ్రీపొందిన వారు)
3. హాస్టలు వార్డెను కావలెను.

ప్రిన్సిపాల్,
విశ్వభారతి విద్యానికేతన్, గుడివాడ,
కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

వేలం ప్రకటన

విశాఖపట్నం జిల్లా
ఫారెస్టు డివిజను

విశాఖపట్నం జిల్లా పారెస్టు డివిజనులోని పుల్లల కూపులు పోల్ మరియు స్మాల్ టింబరు కూపులు మరియు ఇతర అడవి వనవాయిలను అమ్మివేసుకొనుటకుగాను ది 11.4.1974 తేదీ వుదయం 11 గంటలకు విశాఖపట్నం జిల్లా పారెస్టు ఆఫీసరు వారి కార్యాలయము విశాఖపట్నంలో శ్రీ విశాఖపట్నంజిల్లా పారెస్టుఆఫీసరువారిచేత గాని, వారి అనుమతిపొందిన మరి యేయితర ఆఫీసరు చేతగాని బహిరంగముగా వేలం వేయబడును

పైదియ వేలముయొక్క వివరములను విశాఖపట్నం జిల్లా పారెస్టు ఆఫీసరు వారి కార్యాలయమునందు గాని, తనమనంపమైన రేంజికార్యాలయమునందు గాని, పోస్టుద్వారా, లేక వ్యక్తిగాగ గాని సంప్రదించవచ్చును.

(సం.) సి. వేణుగోపాల్,
డిస్ట్రిక్టు పారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం

పలుచోట్ల అధికధరల వ్యతిరేక ప్రదర్శనలు

విజయవాడ, ఏప్రిల్ 6

ఈనెల 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకముగా ప్రజా ప్రదర్శన జరిగింది. శ్రీ యం. నారాయణ శ్రీ వర్మా రాజలింగయ్య నాయకత్వములో, జరిగిన ప్రదర్శన ఆనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆఫీసుముందు శ్రీ వై. గట్టయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో సర్వా రాజలింగయ్య ప్రసంగించారు.

మామకోటలో

వరంగల్‌జిల్లా మామకోట పట్టణంలో ఈ నెల 2 న నివిధ గ్రామాల నుండి వచ్చిన రెండు వందల మందితో అధికధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది. ప్రదర్శనకు శ్రీయుతులు యం. వెంకటపుల్లు, యం, నరహరి, ఏ మల్లారెడ్డి, చింతకాయల రాములు, ఏంగు నర్సయ్య, కొంతం పుల్లయ్య ప్రభృతులు నాయకత్వం వహించారు.

ప్రదర్శనుల తహసిల్దారుకు మెమోరాండం సమర్పించారు.

జనగామలో 30 ఎడ్లబండ్లతో ప్రదర్శన

వరంగల్‌జిల్లా జనగామలో ఈ నెల 2 వ కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, హమాలీ సంఘం ఆధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా 30 ఎడ్లబండ్లతోనూ, వేయిమందితోనూ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనకు శ్రీయుతులు తల్లా నర్సింహారెడ్డి, గౌడ్, చిన్నం యాదగిరి, కె. లక్ష్మయ్యల నాయకత్వం వహించారు. ప్రదర్శనులు తహశీల్దారుకు మెమోరాండం సమర్పించారు. తరువాత జరిగిన బహిరంగ సభలో శ్రీ ఆర్. మల్లారెడ్డి శ్రీ పి. నర్సారెడ్డి ప్రసంగించారు

నెల్లూరులో

ఈనెల 2వ నెల్లూరుటౌన్‌లో 300మందితో అధికధరల వ్యతిరేక ప్రదర్శనజరిగింది జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు నుండి బయలుదేరిన ఈ ప్రదర్శన కలెక్టరు ఆఫీసుకు చేరగానే శ్రీయుతులు పి. రామకోటయ్య, యం. చిదంబరం, జి. రామచంద్రయ్య, యం. రామచంద్రయ్య, జి. శేషరామిరెడ్డి కె. తండ్ర మోహన్‌లు ఆఫీసులో మెమొరాండం యిచ్చారు.

రాజమండ్రిలో బహిరంగసభ

పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా ఈ నెల 2 న నిరసన ప్రదర్శన, ఆనంతరం కోటగుమ్మం దగ్గర శ్రీ వరదా బ్రహ్మానందం అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ అంబళ్ళ సూర్యారావు సభకు నివేదన వరిచయం చేశారు. శ్రీ ఆకుల శాస్త్రారావు దేశభక్తి గేయం పాడినారు

సభలో సమస్యను వివరిస్తూ శ్రీయుతులు వరదా బ్రహ్మానందం, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, కార్మిక నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి, విద్యార్థి నాయకులు శ్రీ కె అరుణ కుమార్, యువజన నాయకులు శ్రీ యం. ఏడుకొండలు ప్రసంగించారు.

సిరిసిల్లలో

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో అధిక ధరలకు వ్యతిరేకంగా మూడువేల మందితో శ్రీ ఆదేపు పెంటయ్య అధ్యక్షతన ఈ నెల 2 వ తేదీన బహిరంగ సభ జరిగింది.

సభలో అహమద్ నగర్ లాల్‌బావుటా చేనేత కార్మిక నాయకులు శ్రీ రత్నాకర్, శ్రీ సుదర్శన్, శ్రీ బాలాజీ తదితరులు ప్రసంగించారు.

గ్రామీణ విద్యుదీకరణ

(4 వ పేజీ తరువాయి)

సూచిస్తుంది. రాష్ట్రంలో ముఖ్యంగా అప్‌లాండ్ ప్రాంతాలలో వ్యవసాయ పంపింగ్‌కు గిరాకీ అనాధారణంగా వుంది

నల్గొండ, కరీంనగరు, చిత్తూరు జిల్లాలో, కోస్తాలోని అప్ లాండ్ ఏరియాలు ఈ విషయంలో అగ్రస్థానం వహిస్తున్నాయి. విద్యుత్ శక్తి సరఫరా కోరుతూ అనేక మంది వ్యవసాయదారులు పెట్టుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. వీటికి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తక్షణంగానే పరిశీలించ వలసివస్తుంది ప్రస్తుత రాష్ట్రంలో దగ్గరగా 98000 డీ పెర్ పంపుసెట్లు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం తమకు దొరకడంలేదు. కమతము దరదాగా పెరిగిపోయినందువల్లను వీటిని విద్యుత్ ద్వారా నడపటానికి వీలుగా మార్చవలసివుంది. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరాకు విద్యుదీకరణకు జరిగిన గ్రామాలు కనీసం రు. 3000 నుండి రు. 5000 అవుతుంది. అదే విద్యుదీకరణ జరగనిగ్రామంలోఅయితే రు. 4000 నుండి రు. 6000 అవుతుంది. కాగా గ్రామసీమల విద్యుదీకరణ కార్యక్రమాన్ని కొనసాగించే సమస్య బృహత్తరమైనది చెప్పక తప్పదు. పంపుసెట్లను ధరిస్తున్న విద్యుదీకరణ కానిందరం కూడా సరఫరా విధానంలో పెక్కు అభివృద్ధికరమైన పరిణామాలు అవసరతను నిరూపిస్తున్నది తనకున్న కొద్దిపాటి వనరులతో ఈ కార్యక్రమానికి పెట్టుబడి పెట్టడం రాష్ట్ర విద్యుత్శక్తి బోర్డుకు తన మామూలు విద్యుత్సరఫరా ట్రాన్స్‌మిషన్ కార్యక్రమాలకు అదనంగా నిర్వహించడం కష్టసాధ్యమౌతున్నది. గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలు లాభపాటి కానందున ఈ పథకాలకు రాష్ట్ర విద్యుత్శక్తి బోర్డు నుండి తగినంత ప్రోత్సాహం లభించలేదు.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలు 12½% తిరిగి కాగలదన్న భావంతో మంజూరు చెయ్యబడతాయి. కాని. అవి స్వయంపోషకం కావడానికి 25 7% రావలసివుంటుంది. కాగా, 1970 71 సంవత్సరం నుండి రాష్ట్రంలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలను రూపొందించడంలో నిర్వహించిన పాత్ర ముఖ్యంగా అనుకరణీయమైనది.

1969 లో భారత ప్రభుత్వం యీ క్రింది ఉద్దేశ్యంతో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను స్థాపించింది.

1. గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు పెట్టుబడి సహాయం.
2. రాష్ట్ర విద్యుత్శక్తి బోర్డులు జారీ చేసే స్పెషల్ రూరల్ బాండ్లకు హామీ యివడం

3. దేశంలో రూరల్ ఎలక్ట్రిక్ కో ఆపరేటివ్‌లను స్థాపించి పెట్టుబడి సహాయం చేయుట రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ డెవలప్‌మెంటల్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ చేసే పనినే చేస్తుంది అంటే కార్పొరేషన్ పెట్టుబడి పెట్టే పథకాలు సక్రమంగా అర్థికంగా లాభపాటి కావలానికి సాంకేతికంగా పటిష్టంగా వుండడానికి వీలుగా రూపొందేటట్లు చూడడం దాని ప్రత్యేక బాధ్యత. అంతే కాదు గ్రామసీమలలో వ్యావసాయిక, పారిశ్రామికోత్పత్తులను పెంపొందించడంలో తోడ్పడడానికి వాటిని అమలు జరిపించడానికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో సమీకరించి ఆ ప్రాజెక్టులను సమన్వయపరచడం చేస్తుంది రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు దృక్పథంతో వ్యవహరిస్తుంది. అంటే ప్రతి ప్రాజెక్టు పాంకేతికంగా విశిష్టమై, ఆర్థికంగా లాభపాటిగా వుండేటట్లు చూస్తుంది. అంటే పంపిణీకి, ఉత్పాదన వగైరాలకయ్యే ఖర్చు మాత్రమైనా అది ఆర్జించాలి. పెట్టుబడి మీద తగుమాత్రం వ్యవధిలో లాభదాయకం కావడానికి వీలుగా కొంత వీటిలో కూడా వుండేటట్లు చూడాలి. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ సహాయంతో యీ రాష్ట్రం అనేక కష్టసాధ్య పథకాలను చేపట్టడమేగాక 'మిని స్కీములనుకూడా చేపట్టింది.

పెక్కు గ్రామాలను ఒక వర్గంగా చేర్చి వాటి విద్యుదీకరణ జరిపివడమే క్లస్టర్ స్కీం అక్కడ ఇదివరకే పెద్దగా ఇంప్రూవ్‌మెంట్ స్కీములు హరిజన వాడలకు ప్రత్యేక స్కీములు మొదలగునవి వుండే కొండ ఎడారి లేదా గిరిజన ప్రాంతాల విద్యుదీకరణ పథకాలు కూడా నిర్వహిస్తున్నది

ఇటీవల కొన్ని సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో కొందరగా ఎలక్ట్రిక్ మయమ్యయడం పరితంగా డిస్ట్రిబ్యూట్ చేయడం పరితంగా డిస్ట్రిబ్యూషన్ నిస్తంలో లోపాలు ఏర్పడి లోటులేకుండా తరుచుగా విద్యుత్ సరఫరాకు అటంకాలు సంభవిస్తున్న మాట నిజం. గ్రామ సీమ విద్యుదీకరణ కొనసాగిందడంలో యిట్టి పాంకేతికయిబ్బందులను అంతగా పరిగణించడం దానికి తక్కువగా చేయడం తీసుకొనవలసి వున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఎద్దులను అభివృద్ధిపరచి సద్వినియోగం తగ్గించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి రుణాలు తీసుకొంటున్నది. విద్యుత్శక్తి వర్థమై పోకుండామానూ, దానివల్ల మిగిలినవిద్యుత్తును కొత్తవినియోగదారులకు అల్పం చేస్తున్నది లేదా పున్న వాడకందారులకు ఎక్కువగా వాడుకొనే అవకాశాలిస్తున్నది. మొత్తం మీద దేశంలో విద్యుత్ కొరత ఏర్పడి వున్న సమయంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం వున్నది.

అధ్యాయనము ఎరియాలు 18 గ్రామాలకు వెనుకబడివున్నప్రాంతాలలో 30 గ్రామాలకు గిరిజన ప్రాంతంలో ఒక గ్రామము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుత్శక్తిబోర్డు రూరల్‌నుండి మంజూరు పొందినది ఈ పథకాలు 2560 గ్రామాలకు వర్తిస్తాయి 42766 పంపుసెట్లకు 3242 లమునరిత్రమలకు విద్యుత్ సరఫరా నిస్తాయి. అంతేగాక ఎనిమిది 36.1 కెవి సబ్ స్టేషన్లు, లైన్ల ఏర్పాటుద్వారా అయిదుసిస్టంఇంప్రూవ్‌మెంటు స్కీములకు, నిరిసిల్లలో ఒక సహకార విద్యుత్శక్తి సరఫరా సంఘం ఏర్పాటుకు మంజూరు పొందింది

కడపజిల్లాలోని రాయచోటి తాలూకాలో ఒకటి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి లో ఒకటి రెండు సహకార సంఘాలలో యిటీవలే అమోదం పొందాయి

గత 4,5 సంవత్సరాలలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రభుత్వం సమకూర్చిన ప్రత్యేక అభివృద్ధినిధుల నుండి గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాన్ని కూడా బోర్డు చేపట్టింది ఎనిమిదు ఈ కార్యక్రమం క్రింద 1870 గ్రామాలకు విద్యుత్శక్తి అందించింది ఇన్ని జరిగినా, ఆర్థిక లోపం వల్ల గ్రామీణ విద్యుద్దీకరణకు కమ్యూనియల్ బ్యాంకుల నుండి గూ తనకా బ్యాంకుల నుండి సాధ్యక ఋణ పథకం క్రింద ఆర్థిక సహాయం సమకూర్చుకోవలసి వుంటుంది. పెక్కు అగ్రికల్చరల్ పంపుసెట్లకు విద్యుత్శక్తి విడుదల కియ్యబడింది

ఈ విధంగా రాష్ట్రంలోని గ్రామీణ విద్యుదీకరణ పథకం సర్వవిధాల ప్రోత్సాహం సంతరించుకొన్నది.

జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ సిబ్బంది ఆందోళన విరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

యూనియన్లతో జరిగిన చర్చలం ఫలితంగా నేటికి 40 రోజులుగా జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగులు కొనసాగించుతున్న రిలే నిరాహారదీక్షలు విరమించారు

నాలుగు సంవత్సరాలపాటు అమలులో వుండే ఈ చర్చలం ప్రకారం సిబ్బంది వేతనాలు 22 శాతం పెరుగుతాయి.

మూడు, నాలుగు తరగతుల ఉద్యోగుల కనీస వేతనాలు రు 45లు, రు 387 లుగా నిర్ణయించబడ్డాయి

ఈ ఒప్పందం 1973 జనవరి నుండి అమలులోకి వస్తుంది

చర్చలం మూలంగా 19 వేలమంది పైగా ఉద్యోగులు లాభపడతారు.

సచివాలయం వద్ద కార్మికుల ప్రదర్శన

హైద్రాబాద్ ఏప్రిల్ 5

నేటిఉదయం ముషీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం నుంచి సచివాలయం వద్దకు కార్మికుల పెద్ద ఊరేగింపు జరిపారు.

ఈ ఊరేగింపులో రాజేంద్ర ఆయిల్ మిల్స్, బరన్ అండ్ స్టీరీ వర్క్సు, కృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ, వ్యక్తిగత మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

ఈ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని, పి. యఫ్. లోనసులకు వంటివిందిన చట్టాలు అమలు జరగడంలేదని, కనీస వేతనం రు. 250 లు ఉండాలని ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు.

డిమాండ్లను పరిష్కరించడానికి ఒక తేదీని నిర్ణయిస్తానని ముఖ్యమంత్రిహామీఇచ్చారు.

ఊరేగింపుకు పై యూనియన్ల అధ్యక్షులు శ్రీ యం. ఎ. రజాక్, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రాములు నాయకత్వం వహించారు.

ఆగ్నేయ రైల్వేలో బుక్‌స్టాల్స్ నిర్వహణకు కాంట్రాక్టులు

కంకర్జా, ఏప్రిల్ 4

ఆగ్నేయ రైల్వేలోని వివిధ స్టేషన్లలో బుక్‌స్టాల్స్ నిర్వహణకు సంబంధించిన కాంట్రాక్టులను, విద్యార్థులకు కల నిరుద్యోగ వ్యక్తులు లాగ స్వాములుగా ఏర్పడిన రిజిష్టర్డు పార్టనర్‌షిప్ కంపెనీలకు ఐదు సంవత్సరాల వరకు లేటాయించాలని నిర్ణయించారు. అటువంటి కాంట్రాక్టులు బిలాసపూర్, కాంప్టీ, మేడా, సలాసా, కంటాబంజి, మహాసముంద్, ఖారీర రోడ్డు సంబల్‌పూర్ రోడ్డు, గర్హెడ, పిపిగోపాల్, అష్టయి, వర్లాకేమిడి, బ్రజరాజ్ నగర్, నయాపూర్, తార్‌గ్రామ, ఉమేరియా స్టేషన్లలో త్వరలోనే యివ్వాలని నిర్ణయించబడింది.

దక్షిణాఫ్రికా విమానం కూలి 77 మంది సజీవదహనం

జొహెన్‌బర్గ్ (దక్షిణాఫ్రికా) ఏప్రిల్ 4

దక్షిణాఫ్రికాకు చెందిన విమానం నేడు ప్రిన్సిప్ టౌన్ (రోడ్సియా) వద్ద కూలిపోగా 77 మంది గల కార్మికులు సజీవదహనమయ్యారు.

రైల్వేకార్మికుల సమ్మె సన్నాహాలు

—బిట్రగుంటలో

బిట్రగుంట, ఏప్రిల్ 5

ఏప్రిల్ 10 వ తేదీనుండి సమ్మె చేసేందుకు బిట్రగుంటలో రైల్వే కార్మికులు సన్నాహాలు చేస్తున్నారు.

రైల్వే ఎంప్లాయీస్ సంఘ మినహా మిగిన రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు మార్చి 31 న సమావేశమై యూనియన్‌కు యిద్దరు ప్రతినిధుల చొప్పున సమ్మె నిర్వహణకై జాయింట్ కమిటీని ఎన్నుకున్నారు.

కమిటీ కన్వీనర్‌గా సౌత్ సెంట్రల్ రైల్వేవర్కర్స్ యూనియన్ బ్రిటగుంట బ్రాంచి కార్యదర్శి శ్రీ పి. వి. రావు ఎన్నుకోబడ్డారు.

సౌత్ సెంట్రల్ రైల్వేవర్కర్స్ యూనియన్, మజ్దూర్ యూనియన్ లోకోవర్కింగ్ స్టాఫ్ అసోసియేషన్, టి. ఎన్. ఆర్. కౌన్సిల్, ఎంప్లాయీస్ యూనియన్, స్టేషన్ మాస్టర్ల సంఘ ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు

ఆలిండియా రైల్వేవర్కర్సు ఫెడరేషన్ వారు పోస్టర్లను అంటించడం, సమావేశాలు జరపడం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు.

ANDHRA CHRISTIAN COLLEGE, GUNTUR

The 87 th Anniversary and 2 nd Convocation at the Andhra Christian College, Guntur will be held on Monday, the 15 th April 1974 in the College premises at 4-30 P. M.

The candidates who have registered for receiving the degree in presence are requested to attend the function.

(Sd.) N. ISAAC,
Principal

ANDHRA UNIVERSITY
NOTIFICATION

The last date for the receipt of applications for pass Certificates of Candidates who passed the Matriculation and P. U. C Examinations in January, 1974 is 18th April, 1974. Applications should be accompanied by proper identification certificates and a chalan for Rs- 6-50 each (which includes postal charges also). Applications received after above date will have to be accompanied by a chalan for Rs.11-50 each (which includes postal charges also). The Certificates will be issued after 15th August 1974 to the Candidates direct by Registered Post.

(BY ORDER)

University Office,
Waltair.
Dated 27-3-1974.

CH, SREERAMAMURTI.
Controller of Examinations

విజయవాడ థర్మల్ కేంద్రం
శంకుస్థాపన మహోత్సవ సందర్భముగా
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

టెక్నోట్రేడ్స్

ఇంజనీర్స్ అండ్ కంట్రాక్టర్స్
వ్రకాశంరోడ్, గవర్నర్‌పేట, విజయవాడ-2
ఫోన్: 77827

అధికారం పొందిన డీలర్లు: ఫిలిప్స్ లైటింగ్ సామాగ్రి, వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్, సీమన్స్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్, జ్యోతి పంప్ సెట్లు, ట్రోపాడర్ కేబుల్స్, జి. ఇ. సి. వాటర్ హీటర్స్, ఫ్యాన్లు మొదలగునవి.

భారత ప్రధాని,
శ్రీమతి ఇందిరాగాంధి
బీబీనగర్ - నడికూడి ప్రాజెక్టుకు
బీబీనగర్ ప్రాజెక్టు స్థలంలో
ఈ రోజు
ఉదయం 9-30 గంటలకు శంకుస్థాపన చేస్తారు

మరియు

వ్యాగన్ వర్క్‌షాప్ నిర్మాణానికి
విజయవాడ (రాయనపాడు) వద్ద
సాయంత్రం 4-45 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు

రైల్వే మంత్రి
శ్రీ యల్. యన్. మిశ్రా
హాజరౌతారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ జలగం వెంగళరావు
అధ్యక్షత వహిస్తారు

దక్షిణ మధ్య రైల్వే

Books From The U. S. S. R.

NOW AVAILABLE

S.No.	Title	Author	Pages	Price
1.	Anti-Duhring	F. Engels	503	1-80
2.	Dialectics of nature	F. Engels	404	3-00
3.	Problems of the History of Philosophy	Theodor Oizerman	461	4-80
4.	Peoples control in Socialist Society (Socialism today series)	Victor Turovtsev	185	3-20
5.	The Future of Society (A critique of Modern Bourgeois Philosophical and Socio-political conception - Theories and Critical studies series).		375	5-40
6.	Soviet Economic Reform: Progress and problems	Rumyantsev & Others	247	3-50
8.	Central Asia in Modern Times (A History from the Early 19 th Century)	Devendra Kaushik	270	2-90
	LITERATURE			
9.	On Literature	Maxim Gorky	397	5-00
10.	Letters	Maxim Gorky	200	4-00
11.	Voices of Friends	Soviet Poets	188	2-90
12.	Snowtime (Novel)	Ivan Shamyakin	486	5-80
	POPULAR SCIENCE			
13.	In Quest of the Quantum	L. Ponomarev	375	3-00
14.	This Chancy, Chancy, Chancy World	L. Rastrigin	287	2-60
	ENGINEERING			
15.	Fundamentals of Cable Engineering	V. Privezentsev & Others	408	8-00

Available with all leading Booksellers
For further particulars please contact:

VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA.

VISALAANDHRA BOOK HOUSE,
HYDERABAD.

మార్క్సిస్టుపార్టీలో ఐక్యతావాంఛలు

పెడచెవినబెడుతున్న నాయకత్వ పాత ధోరణి

కలకత్తా, ఏప్రిల్ 6

ప్రజా ప్రయోజనాలను రక్షించడానికి పోరాటాలు నడిపేందుకుగాను ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై జాతీయ ప్రజాతంత్రశక్తుల ఐక్యత అవసరమని పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు పార్టీలోని ఒకవర్గం కొంతకాలంగా ప్రచారం చేస్తున్నది ధరలు పెరుగుదలకు, అహార కొరతకు వ్యతిరేకంగాను, యజమానుల తోడేళ్ళ దాడుల నుంచి కార్మిక వర్గం, పాలుదార్ల ప్రయోజనాలను రక్షించడానికి తక్షణమే ఐక్యపోరాటాలను ప్రారంభించాల్సిన అవసరం ముందని ఈ వర్గం నొక్కివెబుతున్నది.

ఈ విషయంలో మార్క్సిస్టు పార్టీకి చెందిన కార్మికసంఘం, రైతుసంఘం కొంతవరకు హర్షణీయమైన వైఖరిని తీసుకున్నాయి.

ట్రేడ్ యూనియన్ రంగంలో, పరిశ్రమల వారీ పోరాటాలలో విభిన్న రాజకీయ విశ్వాసాలకు చెందిన కార్మికులమధ్య ఐక్యతను కాపాడడానికి ఇటీవల కాలంలో మార్క్సిస్టు పార్టీ అధినేతృత్వంలోని ఐ. టి. యు నాయకులు జాగ్రత్తపడ్డారు. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల 2½ లక్షల మంది జూట్ కార్మికుల సమ్మె సందర్భంగా ఐ. యన్. టి. యు సి లోని ఒకవర్గం కార్మికులకు ద్రోహం చేసింది. అయితే ఆ పోరాటాన్ని కాంగ్రెసు వ్యతిరేక పోరాటంగా మార్చడానికి సి. ఐ. టి. యు నాయకులు దానిని ఉపయోగించుకోలేదు పైగా, నాయకులకు ఎదురు తిరిగి సమ్మెలో జేరిన మెకానిక్ ఐ. యన్. టి. యు సి. అనుయాయులతో ఐక్యతను నిలిపివేయకోవాలనే ఉత్పుకతను వారు ప్రదర్శించారు.

రైతు మహాసభ

మార్క్సిస్టుపార్టీకి చెందినరైతుమహాసభ (పశ్చిమ బెంగాల్), మాల్దాలో జరిగినప్పుడు ఈ మహాసభలో మాట్లాడడానికి కమ్యూనిస్టు పార్టీకి చెందిన రైతు నాయకులను ఎందుకు ఆహ్వానించలేదని అనేకమంది ముఖ్యమైన ప్రతినిధులు నాయకత్వాన్ని నిలదీయనీ అడిగారు. అఖిల భారత మహాసభకు కమ్యూనిస్టు పార్టీ రైతు నాయకులను ఆహ్వానించడం జరుగుతుందనే వాగ్దానంచేసి, వారిని మార్క్సిస్టుపార్టీ నాయకత్వం సర్దుబాటు చేసుకోవలసి వచ్చింది.

పాలుదార్ల ప్రయోజనాలను కాపాడటానికి కమ్యూనిస్టుపార్టీకి చెందిన రైతు సంఘంతో పాటు ఇతర రైతుసంఘాలతో కలిసి జిల్లా స్థాయిలో ఐక్య రైతు ఉద్యమాన్ని నిర్మించాలని మాల్దా మహాసభ తీర్మానించింది

అయితే మార్క్సిస్టుపార్టీలోని ఒకవర్గం యొక్క ఐక్యతా వాంఛను బలీయమైన మరొక వర్గం గట్టిగా వ్యతిరేకిస్తోంది, ఐక్యతా వాంఛ బలపడకుండా చేసే ప్రయత్నంలో భాగంగా, నాయకత్వంలోని ఈ వర్గం ముజఫర్ అహ్మద్ చేసినమూడ వినియోగించుకుంటున్నది. ఐక్య సంఘటన ప్రతిపాదనలో మార్క్సిస్టుపార్టీ పార్లమెంటరీవాదాన్ని 'అవకాశవాదం'గా ముజఫర్ అహ్మద్ వర్ణించారని, మార్క్సిస్టు పార్టీ అనధికార వార పత్రికలో ఇటీవల ఒక వ్యాసాన్ని ప్రచురించారు. ఐక్యతను కోరుతున్న వారి నోళ్ళను మూయించడానికి మృతిచెందిన నాయకుని ప్రతిష్ఠను, అధికారాన్ని కూడా వినియోగించుకుంటున్నారు.

ఇదిలా వుండగా, పార్టీలో రాజకీయ తర్కలన్నింటినీ సమ్ముచేయడానికి నాయకత్వంలోని ఒక వర్గం ప్రయత్నిస్తున్నది.

కొంత కాలంగా, రాజకీయ తర్కను సాగించే హక్కును ప్రజా సంఘాలకు లేకుండా చేశారు. రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలను తీసుకోవడం, అమలు చేయడానికి క్రింది కాలాలను వంచించడం జరుగుతున్నది.

క్రింది కాలంలో రాజకీయ తర్కను ప్రోత్సహించాలని మార్క్సిస్టుపార్టీ గత మహాసభలో నొక్కి చెప్పింది. ఈ సమస్యపై పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య గంటసేపు మాట్లాడారు. పశ్చిమ బెంగాల్, కేరళలాంటి పరిణతి చెందిన కాలాలు కూడ సాధారణ సమస్యలపై రాజకీయ తర్కలను ప్రోత్సహించే పద్ధతికి స్వస్తి చెప్పడం విచారకరమని ఆయన అన్నారు. పరిస్థితి కొంచెంగానైనా మారినట్లు కనిపించడంలేదు. వాస్తవానికి పరిస్థితి యింకా అధ్వాన్నమైంది. నాయకత్వంలోని ఒక వర్గం అభిప్రాయాలతో ఏకీభవించనివారిని వేధించుకు తినడం ప్రజాక్షణా తర్కలకు గురి చేయడం జరుగుతూంది.

కాలేజి టీచర్ల వేతనాల సవరణ

శ్రీ మాడిశ్యారావు హర్షం

గుంటూరు, ఏప్రిల్ 5

యూనివర్సిటీలు, కళాశాల టీచర్ల వేతనాలు సవరిస్తూ కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనకు అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యం. మాడిశ్యారావు ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు

సవరించబడిన వేతనాలను రాష్ట్రప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆ స్కేళ్ళను పదికంటే తైర్కెర్లకు అనైంటు పదికంటే తైర్కెర్లకు, లైబ్రేరియన్లకు అనిచెప్పి టి లైబ్రేరియన్‌లను కూడా వర్తింపచేయాలని యు. జి. సి. ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రస్తుతమున్న ట్యూటర్లను, డిమాన్స్ట్రేటర్లను అసిస్టెంట్ లెక్చరర్లుగా చేయడాన్ని కేంద్రప్రభుత్వం నిపాదు చేయకపోవడంపట్ల ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు

జూనియర్ లెక్చరర్లను అసిస్టెంట్ లెక్చరర్లుగామార్చు చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

జూనియర్ లెక్చరర్ల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 5

అనుబంధ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు వేతన విద్యాశాఖ మంత్రి శ్రీ యం. ఎ. కృష్ణారావును కలుసుకొని డిగ్రీ కళాశాలల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్ల కేడర్‌ను రద్దుచేసి యు. జి. సి. కేడర్‌గా మార్చాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

మంత్రి అవసరమైన దస్కాలు తీసుకో బడతాయని వారికి హామీ ఇచ్చారు.

సంగీత దర్శకులు శ్రీకోదండపాణిమృతి

మద్రాసు, ఏప్రిల్ 5

ప్రఖ్యాత సినీ సంగీతదర్శకులు శ్రీ ఎస్. ఏ కోదండపాణి నేటిసాయంత్రం యిక్కడ కి గంటలకు మృతి చెందారు.

వ్యక్తి అస్వస్థత అనంతరం ఆయన మృతిచెందారు.

ఆయన వయస్సు 42 సంవత్సరాలు

మీరు సైకిలుత్రొక్కి పనికి పోయి వచ్చేందుకు మీరు 100 గ్రాముల గ్లూకోస్ కోల్పోతారు!

మీరు కోల్పోయే శక్తిని గ్లాక్సోస్-డి భర్తీ చేస్తుంది

పని సమయాల్లోనే గాక ఇతర వేళల కూడా మీరు చాలా శ్రమించ వలసి ఉంటుంది ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి గ్లాక్సోస్-డి మీకు అదనపు శక్తి నిస్తుంది ఇది పీల్చినది, తుది కలది

మీరు అలసట చెందినప్పుడు కాఫీలోగాని టీకప్పులోగాని రెండు చెంచాల గ్లాక్సోస్-డి తీసుకోండి వెంటనే మీకు శక్తి పొందగలరు



గ్లాక్సోస్-డి®
తక్షణ శక్తి కోసం

dCP/GL/24 103





విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామనాథరి, ముద్రణ: స్వతంత్ర అర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004, R. No. 1138/57.